క్లుప్తంగా

రోడ్డుకిరువైపులా తుప్పల తొలగింపు



ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో తుప్పల తొలగింపు

రావికమతం: ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు శుక్రవారం రోడ్డుకిరువైపులా తుప్పలను ముళ్లకంపలను తొలగింపు చర్యలు చేపట్టారు. మేడివాడ – బాదనపాడు బీటీరోడ్డులో తుప్పలు పెరిగిపోయి కప్పేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. బాదనపాడు వెళ్లిన ఎస్‌ఐ ఇక్కడ పరిస్థితిని గమనించి వెంటనే ట్రాక్టర్‌ను రప్పించి తుప్పల తొలగింపు చర్యలు చేపట్టారు. ఆయన చొరవకు గ్రామస్తులు ఎంతగానో సంతోషించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతికి సంతాపం



శ్రీనివాసరావు పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి బాలరాజు

నర్సీపట్నం: మున్సిపాలిటీ 16వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి భర్త శ్రీనివాసరావు (కన్ను శ్రీను) శుక్రవారం మృతి చెందాడు. అతడి పార్థివ దేహాన్ని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంత్యక్రియల్లో పాల్గొని పాడి మోశారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకు లు, పట్టణ ప్రముఖులు ఘన నివాళులర్పించారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ, పోస్టల్ అధికారులు

గొలుగొండ: ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి భార్యకు పోస్టల్ అధికారులు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు రూ.10 లక్షల ప్రమాదబీమా చెక్కు శుక్రవారం అందజేశారు. చీడిగుమ్మల గ్రామానికి చెందిన చింతల గోవింద్ రెండు నెలల క్రితం చెరువులో పడి మృతి చెందాడు. అతడికి పోస్టల్‌లో ప్రమాద బీమా ఉండటంలో ఆయన భార్య లక్ష్మికి ఈ మొత్తం మంజూరైంది. ఈ సందర్భంగా పోస్టల్ ఏడీ వై. రాజేష్, అధికారులు ఐ. కుమార్, గంగాధర్, శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోస్టల్‌లో రూ.399 చెల్లించి ప్రమాద బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, కసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత



కార్యదర్శులకు సామగ్రి అందిస్తున్న ఎంపీపీ

చీడికాడ: ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ కురచా జయమ్మ కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని 13 సచివాలయాల కార్యదర్శులకు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఖో–ఖో, బ్యాడ్మింటన్ క్రీడలకు సంబంధించి సామగ్రిని పంపిణీ చేశారు. ఎంపీడీవో జయప్రకాష్, ఈవోపీఆర్డీ కామేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

కె.కోటపాడు: మండలంలో వచ్చే నెలాఖరుకు 285 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలని ప్రత్యేకాధికారి నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధికారులతో మాట్లాడారు. శనివారం నుంచి సచివాలయ స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ ఏఈ డి.నాయుడు, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీవో ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ అల్లు శ్వేత, ఏపీఎం వెంకటలక్ష్మి, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు రామారావు, ప్రసాద్, గోవింద్ పాల్గొన్నారు.

మాకవరపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో హౌసింగ్ ఏఈ రవికుమార్ సమావేశం నిర్వహించారు. 15 సచివాలయాల పరిధిలో 350 మంది లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. లేదంటే స్థలాలను రద్దు చేస్తారన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



కుళాసా.. చెల్లాయ్!

కె.కోటపాడు మండలం

పంచాయతీలు	మొత్తం కుటుంబాలు	జలజీవన్ మిషన్ నిధులు	మంజూరైన పనులు	పూర్తయినవి	కుళాయినీరు అందుతున్న పంచాయతీలు	ఇంటింటికీ కుళాయిల కనెక్షన్లు
32	15,945	రూ.38.58 కోట్లు	135	70 పనులు	21	రూ 12 వేలు

జగనన్న పాలనలో నీటి కష్టాలు తప్పినాయే చెల్లాయ్.. లేదంటే తెల్లారే.. లేచి లేవంగానే బిందెలతో బావుల వద్దకు చేతిపంపుల వద్దకు పరుగులు పెట్టాల్సి వచ్చేది. అక్కడ గంటల కొద్దీ నిరీక్షిస్తే గానీ గుక్కెడు నీరు దొరికేది కాదే.. ఇప్పుడు ఆ బాధలన్నీ లేవే.. అదేదో జల జీవన మిషనంట..! ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇత్తున్నారు. రోజూ రెండు పూటలా మంచినీరు వత్తంది.. అంటూ గ్రామాల్లో అక్కచెల్లెమ్మలు చెప్పుకుంటున్న కబుర్లివి.

- తాగునీటి కష్టాలు తీరాయి
- నేరుగా ఇంటి వద్దకే సరఫరా
- గ్రామాల్లో మహిళల ఆనందం



గొట్లాంలో ఇంటింటి కుళాయిల ఏర్పాటును పరిశీలిస్తున్న నేషనల్ జలజీవన్ మిషన్ సభ్యులు(ఫైల్)

కె.కోటపాడు: ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం కె.కోటపాడు మండలంలో నెరవేరుతోంది. మండలంలో చింతపాలెం, భూమిరెడ్డిపాలెం, లెక్కల పైడమ్మపాలెం, గొర్రుపోటువానిపాలెం గ్రామాల్లో ప్రజలకు చేతిబోర్లు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం గొర్రుపోటువానిపాలెంలో 20 వేల లీటర్లతోపాటు మిగిలిన మూడు గ్రామాల్లో 10 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచి నీటి పథకాలను ఏర్పాటు చేస్తున్నారు. పాతవలస, కె.సంతపాలెం గ్రామాల్లో గతంలో 10వేల లీటర్ల మంచినీటి సామర్థ్యం పథకాలు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం రెండు గ్రామాల్లో 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన పథకాలు ఏర్పాటు చేశారు. జనాభా ప్రాతిపదికన గ్రామంలో ప్రతీ మనిషికి రోజుకు కనీసం 55 లీటర్ల నీరు అవసరంగా గుర్తించి అందుకు తగ్గట్టుగా మంచినీటి పథకాలను కె.కోటపాడు, పింద్రంగి, గొండుపాలెం, దాలివలస, కొత్త అగ్రహారం, పాచిలవానిపాలెం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేశారు.



చింతపాలెంలో కొత్తగా నిర్మించిన మంచినీటి ట్యాంకు

ఇంటి ముంగిటకే..



గతంలో చేతిబోరు నీరు కోసం గంట కొద్దీ వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేది. అదే వేసవిలో అడుగంటిన భూగర్భ జలాల కారణంగా నీటి కష్టాలను చవిచూడాల్సిన వచ్చేది. ప్రస్తుతం మా గ్రామంలో మంచినీటి ట్యాంక్ నిర్మించారు. ఇంటింటికీ కుళాయిల కనెక్షన్ వేశారు. నీటిని ఇంటి వద్దనే పట్టుకుంటున్నాం. నీటి కష్టాలు తొలగినందుకు ఎంతో ఆనందంగా ఉంది.

– కోటమ్మ, లెక్కల పైడమ్మపాలెం

రెండు పూటలా నీరు



నీటి కష్టాలు ఎప్పుడు తీరుతాయోనని ఎదురు చూశాం. ప్రస్తుత ప్రభుత్వం నెరవేర్చింది. పైసా చెల్లించకుండానే మా ఇంటి వద్దకే కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసింది. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిని అందిస్తున్నారు. బోర్ల వద్ద నీటి కోసం పడిగాపులు పడ్డాం. ఇప్పుడు ఇంటి వద్దనే కుళాయి ద్వారా నీటిని సేకరించుకుంటున్నాం.

– లెక్కల దేముడమ్మ, చిరికివానిపాలెం

ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటే లక్ష్యం



మండలంలో ఇప్పటికి 12 వేల ఇళ్లకు కుళాయి నీరు అందిస్తున్నాం. మిగిలిన గ్రామాల్లో జనవరి రెండో వారంలోగా పనులు పూర్తి చేసి ఇంటింటి కుళాయిల ఏర్పాటు చేయనున్నాం. ప్రతీ మనిషికి రోజూ కనిష్ఠంగా 55 లీటర్ల నీరు అవసరంగా గుర్తించి, ఆ మేరకు మంచినీటి పథకాలు ఏర్పాటు చేస్తున్నాం. సురక్షిత నీటిని అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.

– అల్లు సూర్యనారాయణ, డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

సీఎంను కలిసిన ఎమ్మెల్యే గణేష్



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితిని సీఎంకు వివరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో మేజర్ అభివృద్ధి పనుల పురోగతిని సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు.

పీహెచ్‌డీ పట్టాదారుకు అభినందన



డాక్టరేట్ గ్రహీత సత్తిబాబును సత్కరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి

చీడికాడ: నేటి యువత పీహెచ్‌డీ పట్టాదారు గాడి సత్తిబాబును స్ఫూర్తిగా తీసుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. కోనసీమ ఆధునిక శతక సాహిత్యం–ఒక పరిశీలన అనే అంశంపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు ప్రాచ్యభాషా విభాగం తరుపున పరిశోధన చేసినందుకుగాను బైలపూడికి చెందిన గాడి సత్తిబాబు డాక్టరేట్ పొందారు. శుక్రవారం తారువ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎంను మర్యాద పూర్వకంగా కలిసిన అతడిని అభినందించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, మండల యూత్ అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, నేతలు జాజిమొగ్గల ఈశ్వరరావు, దేవినాయుడు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నర్సీపట్నం: పెదబొడ్డేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వీడీవీ రామకృష్ణ తెలిపారు. చెట్టుపల్లి ఫీడర్ పరిధి చెట్టుపల్లి, వెలంకాయలపాలెం, నిండుగొండ, ఎన్.కొత్తూరు, గురంద్రపాలెం, నగరం గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలకు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల స్థాయి నాయకులతో శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ నెల 5న రోలుగుంటలో ప్రారంభమయ్యే బస్సుయాత్రకు ముందు ఐదు వేల మోటారు సైకిళ్లతో పది వేల మంది కార్యకర్తలు స్వాగత ర్యాలీ చేయాలన్నారు. వడ్డాది కాలేజీ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. అనంతరం వెలుగు సిబ్బందితో మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, సర్పంచ్ బండి నూకాలమ్మశ్రీను, జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ బొడ్డేడ సూర్యనారాయణ, సర్పంచ్‌లు గాడి అప్పారావు, మూడెడ్ల శంకరరావు, నాగులాపల్లి రాంబాబు పాల్గొన్నారు.

రోలుగుంట: కరెప్షన్ లేని పాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో ఆయన మాట్లాడారు. ఈ నెల 5న సామాజిక బస్సు యాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఎంపీడీవో కె.ప్రభాకర్రావు, ఈవోపీఆర్డీ నూకరాజు, వెలుగు ఏపీఎం సాధన, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ మండలాధ్యక్షుడు గొర్లె వెంకట రామన్ పాల్గొన్నారు.

జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ

రావికమతం: జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా రావికమతంలో ర్యాలీ నిర్వహించారు. దీన్ని విప్ ధర్మశ్రీ ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు, హింస సంబంధిత విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎంపీపీ పైల రాజు, ఏపీఎం తిలక్, ఎంపీడీవో వెంకన్నబాబు పాల్గొన్నారు.

32 కి.మీ మేర ప్రయాణించి పింఛన్ అందజేత



పినకోటలో వృద్ధురాలికి పింఛన్ సొమ్ము అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ రాజేశ్వరరావు



పొలంలో పింఛన్ అందిస్తున్న వలంటీర్ నాగు

దేవరాపల్లి: చింతలపూడి సచివాలయం పరిధిలోని తామరబ్బ పంచాయతీ శివారు లోవముకుందపురం గిరిజన గ్రామానికి చెందిన దుంబరి గౌరమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురికావడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా పినకోటలోని కుమార్తె ఇంటి వద్ద ఉంటోంది. వృద్ధురాలి దీనస్థితిని తెలుసుకున్న సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పి. రాజేశ్వరరావు(రాజా) శుక్రవారం రెండు వైపులా 32 కిలోమీటర్ల మేర ప్రయాణించిన అతి కష్టం మీద గిరిజన ప్రాంతానికి చేరుకుని ఆమెకు పింఛన్ సొమ్ము అందజేశారు.

గొలుగొండ: ఒకవైపు తుఫాన్ హెచ్చరిక. కోసిన కంది పంట తడిచిపోతుందని రైతు ఆవేదన. శుక్రవారం తెల్లవారే గొలుగొండకు చెందిన వృద్ధాప్య పింఛన్‌దారుడు బత్తుల రమణ తన పొలంలో కందిపంటను కుప్పలుగా పెట్టే పనుల్లో నిమగ్నమయ్యాడు. ఇంతలో కిలోమీటరు దూరం నడిచి తన వద్దకు వచ్చి వలంటీర్ నాగు పింఛన్ సొమ్ము అందించడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు.

వరి పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించండి



దేవరాపల్లి వరి రైతులకు సూచనలిస్తున్న ఏవో కాంతమ్మ

దేవరాపల్లి: తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కోసిన వరి పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించి కుప్పలుగా పెట్టుకోవాలని ఏవో వై. కాంతమ్మ రైతులకు సూచించారు. ఈ మేరకు దేవరాపల్లి, కాశీపురం, రైవాడ, కొత్తపెంట, ములకలాపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఆమె పర్యటించి రైతులను అప్రమత్తంగా చేశారు. ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరికోతలు వాయిదా వేసుకోవాలన్నారు. భారీ వర్షాలకు వరి పొలాల్లో నీరు చేరితే వెంటనే బయటకు పంపించాలని, వరి చేనును పాయలుగా చేసుకోవాలని సూచించారు. ఈమె వెంట మండల వ్యవసాయ విస్తరణాధికారి ఎస్. కిరణ్‌కుమార్ ఉన్నారు.

వరి కోతలు వాయిదా వేయాలి..

రావికమతం: అల్పపీడన ప్రభావంతో వరి కోతలను వాయిదా వేసుకోవాలని ఏవో రూప శుక్రవారం తెలిపారు.గాలులకు చెరకు పంట పడిపోయే ప్రమాదం ఉన్నందున జడలు వేసుకోవాలన్నారు.

సంక్షేమ పాలనకే ప్రజల మద్దతు



మాకవరపాలెం: లచ్చన్నపాలెంలో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నేతలు

వై ఏపీ నీడ్స్ జగన్‌లో ఎంపీపీలు, జెడ్పీటీసీలు



కె.కోటపాడు: మర్రివలసలో బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్



గొలుగొండ: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



దేవరాపల్లి: కరపత్రాలను పంపిణీ చేస్తున్న బూరె బాబూరావు

మాకవరపాలెం: సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే మరలా ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శుక్రవారం వజ్రగడలో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం పనుల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, పార్టీ నేతలు పెట్ల భద్రాచలం, కాళ్ల త్రినాథ్, మిడతాన తాతాజీ పాల్గొన్నారు.

గొలుగొండ: కొంకసింగిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఆవిష్కరించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చిన సీఎం జగన్‌ను మరలా గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి, పార్టీ నాయకులు సత్యనారాయణ, బాబూరావు పాల్గొన్నారు.

దేవరాపల్లి: సర్పంచ్ రొంగలి వెంకటరావు ఆధ్వర్యంలో కొత్తపెంటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలాధ్యక్షుడు బూరె బాబూరావు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ మేలును వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. రాత్రికి అక్కడే భోజనం చేసి పల్లె నిద్ర చేశారు. మండల యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, మండల నాయకులు ఉగ్రూకుల అప్పారావు, గొర్లె రామ కొండలరావు, మజ్జి రాజు, మాజీ సర్పంచ్ రొంగలి శంకరరావు, ఉప సర్పంచ్ అప్పలనర్సమ్మ, చిరికి శంకరరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు: రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సీఎం జగన్ సంక్షేమ లబ్ధిని చేకూర్చుతున్నట్లు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. శుక్రవారం మర్రివలసలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి బోర్డును ఆయన ఆవిష్కరించారు. సర్పంచ్ పొంతపల్లి అప్పలనర్సమ్మ, మాజీ సర్పంచ్ కోటాన సూరిదేముడు, ద్వారపూడి శ్రీను, గొర్రుపోటు వెంకటరావు, చీపురపల్లి అచ్చిబాబు, ఎంపీడీవో ప్రసాద్ పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: లోపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటేతోపాటు పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ దొండా రాంబాబు మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో లంచాలు ఇస్తేగాని సంక్షేమ పథకాలు అందేవి కావని విమర్శించారు. ఇప్పుడు అర్హతే ప్రామాణికంగా అందిస్తున్న జగనన్నకు ప్రజలంతా రెండోసారి పట్టం కట్టాలన్నారు. వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, కోఆపరేటివ్ అధ్యక్షుడు సాయం రమేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా కొండబాబు, సర్పంచ్‌లు మేరుగు కుమారి బాబూరావు, తమరాన శ్రీను, వేపాడ మధు, గోహిశెట్టి శ్రీను, వైస్ సర్పంచ్ చప్పా చిట్టిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడాల ఆనంద్, నాయకులు మణికంఠ పాల్గొన్నారు.

నాతవరం: సరుగుడు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వం వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఏఎంసీ డైరెక్టరు బండి గంగరాజు, సుందరకోట సర్పంచ్ కొండపల్లి రాజు, పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బవరపు వెంకునాయుడు, సీనియర్ నాయకుడు మంకు సాంబమూర్తి, ఎంపీటీసీ తమరాన లోవకృష్ణ పాల్గొన్నారు.

మాడుగుల: కింతలి వల్లాపురంలో సర్పంచ్ తాళ్లపురెడ్డి రాంబాయి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. పార్టీ నాయకులు సోమన్నదొర, బగుడు సీతారామయ్య, తాళ్లపురెడ్డి రాంబాబు, తంటపురెడ్డి బన్నీ పాల్గొన్నారు.

రోలుగుంట: కొమరవోలులో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొర్లె వెంకటరామన్ ఇంటింటా తిరిగి సంక్షేమాల గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు పాచిలి రామకృష్ణ, బోళం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీపై ప్రజల్లో చైతన్యం రావాలి



నర్సీపట్నం: ర్యాలీలో పాల్గొన్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి మధుసూదన్‌రావు

నర్సీపట్నం: హెచ్‌ఐవీపై ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదనపు జూనియర్ సివిల్ జడ్జి మధుసూదన్‌రావు తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏరియా ఆస్పత్రి ఏఆర్టీ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.నీలవేణిదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు.

కె.కోటపాడు: స్థానిక 30 పడకల ఆస్పత్రి వైద్య సిబ్బంది, విద్యార్థులు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మూడు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. తొలుత ఈ ర్యాలీని ఆస్పత్రి సూపరింటెండెంట్ డి.శ్రీలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

చోడవరం రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.రాధాకృష్ణ అధ్యక్షతన హెచ్‌ఐవీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్, సీనియర్ లెక్చరర్లు జి.సత్యనారాయణ, ఐ.వి.డి సత్యవతి, సూర్యవతి, రాధాకృష్ణ, ఎస్ఎం.రఫీయుద్దీన్, ఎన్ఎస్ఎస్ పీవోలు డి.మాల్యాద్రి, బి.పిచ్చమ్మ, రత్నభారతి ప్రసంగించారు.